## ఉద్యోగ విరమణ పొందనున్న అధికారి కి ఆత్మీయ సన్మానం




పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- గురువారం జీ.ఎం కార్యాలయములో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో రెస్క్యూ జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తు ఈ నెల 30న ఉద్యోగ విరమణ పొందనున్న ఎస్.వెంకటేశ్వర్లుని ఆర్జీ-3 జీ.ఎం ఎన్.సుధాకర రావు,ఏ.పీ. ఏ జీ.ఎం కే.వెంకటేశ్వర్లులతో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జి.ఎంలు మాట్లాడుతూ ఎస్.వేంకటేశ్వర్లు సింగరేణి సంస్థలో 37సంత్సరాల పాటు వివిధ పదవుల్లో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఎ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ఎస్ వో టూ జీ ఏం లు జీ.రఘుపతి,బి. సత్య నారాయణ,ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధ కృష్ణ, కే .రాజేందర్, ఎన్. రమేష్,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి. హెచ్.వెంకట రమణ, ఏరియా ఇంజినీర్ వై. వి. శేఖర్ బాబులతో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు




## సంక్షేమానికి సింగరేణి సంస్థ పెద్దపీట:జీ.ఎం.ఆర్.జీ-3





పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- సింగరేణి సంస్థ సంక్షేమానికి ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుందని,సంక్షేమ కార్యక్రమాలకు ఏప్పుడు వెనుకాడదని ఆర్జీ3 జి.ఎం.ఎన్.సుధాకర రావు అన్నారు.గురువారము వివిధ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్జి-3 జి.ఎం శ్రీఎన్.సుధాకర రావు పాల్గొన్నారు. స్థానిక సెంటినరీ కాలనీ లోని పబ్లిక్ పార్కు నందు సుమారు 8 లక్షల రూపాయల వ్యయముతో నిర్మించిన పబ్లిక్ టైలెట్స్, సుమారు 2.5 లక్షల రూపాయల వ్యయము తో నిర్మించిన ఓపెన్ స్టేజ్, జీ.ఎం కార్యలయం ముందు సుమారు 4 లక్షల రూపాయల వ్యయముతో నిర్మించిన సెక్యూరిటీ గార్డ్ చెక్ పోస్ట్ ను, అలాగే జి.డి.కె 10 గని సమీపంలో నిర్మించిన 33 కే వి/3.3 కే వి ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు.వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సంక్షేమానికి ఎప్పుడు వెనకాడదని, సెంటినరీ కాలనీలో నిర్మించినవిశాలమైన వేదికను, సింగరేణి నిర్మించిన పబ్లిక్ పార్క్ ను అందరూ కూడా ఉపయోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం. రామచంద్రారెడ్డి, ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు సి. హెచ్. వెంకటరమణ, ప్రాజెక్ట్ అధికారి ఎన్. రాధా కృష్ణ, సివిల్ డి జీ ఎం పద్మరాజు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మీ నారాయణ లతో ఇతర అధికారులు తదితరులుహా పాల్గొన్నారు.

## ఏఎల్పి గనిలో జిఎం రెస్క్యూ కి ఘన సన్మానం



పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- తేదీ 27 6 2024 నాడు,ఎస్ వెంకటేశ్వర్లు జిఎం రెస్క్యూ ఏఎల్పిలో జిఎం అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా కె.వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.నాగేశ్వరరావు మరియు ఇతర అధికారులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈనెల 30వ తారీఖున పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా రెస్క్యూ జిఎం ఎస్.వెంకటేశ్వర్లు కి మరియు వారు ఏఎల్పికి చేసిన సేవలకు గాను ఏఎల్పి అధికారులు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కే వెంకటేశ్వర్లు జిఎం ఏపీఏ,కే నాగేశ్వరరావు పి ఓ ఏఎల్పి,టి రఘురాం పి ఈ ఏ ఎల్ పి,కే మాధవరావు డీజీఎం ఎంఆర్ఎఫ్ ఆర్జి 2,కే జనార్దన్ ఎస్ఓఎం ఏఎల్పి,విపిజే వెంకటేష్ పిట్ ఇంజనీర్,ఎం రమేష్ సేఫ్టీ ఆఫీసర్ ఏఎల్పి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏక్ పేడ్ మా కే నామ్ పేరిట మొక్కను నాటిన బిజెపి నాయకులు



గోదావరిఖని జనవాహిని జూన్27 ప్రతినిది కోట మల్లేష్ :- జూన్ 23న శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి మొదలుకొని జులై 6న నిర్వహించే జయంతి వరకు పక్షం రోజులపాటు" ఏక్ పేడ్ మా కే నామ్"పేరిట ప్రతి పోలింగ్ బూత్ లో బిజెపి కార్యకర్తలు తమ తల్లి సమక్షంలో మొక్కలు నాటాలని వారు లేని పక్షంలో వారి చిత్రపటాన్ని పక్కన ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని బిజెపి జాతీయ పార్టీ పిలుపు మేరకు 42వ,డివిజన్లోని బిజెపి నాయకులు లక్ష్మీనరసయ్య ఇంటి వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ సందర్భంగా ఇంచార్జ్ ఖ్యాతం వెంకటరమణ మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశ ఐక్యత కోసం ఎనలేని కృషి సల్పినారని ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహి చలేగా నహి చలేగా అని నినదించిన మహనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులుపెద్దపల్లి రవీందర్, మహావాది రామన్న, జక్కుల నరహరి, శీతకారి చంద్రశేఖర్, గణేష్, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలర్ ప్రింటర్ను ప్రారంభించిన: జీఎం.ఆర్.జీ-3



పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- రామగుండం-3 ఏరియా జీ.ఎం కార్యాలయంలోని సర్వే విభాగం నందు సుమారు 2.5 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన నూతన ప్లోటర్ కలర్ ప్రింటర్ ను శుక్రవారం ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్ వో టూ జీ ఎం జీ.రఘుపతి, ఫైనాన్స్ ఎజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా సర్వే అధికారి డి.జనార్ధన రెడ్డి, సివిల్ డిజిఎం పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## సక్రమంగా విధులు నిర్వహించండి : జి.ఎం ఏ.పీ.ఏ





పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- ఉద్యోగులు గైర్హాజరు శాతాన్ని తగ్గించుకోవాలని జీ.ఎం. ఎ.పి.ఎ శ్రీ కె.వెంకటేశ్వర్లు అన్నారు.2023 సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు 100 మస్టర్లు చేయని వారు ఈ సంవ్సరంలో మే నెల వరకు కనీసం 50 పనిదినాలు(మస్టర్లు) కూడా హాజరుకాని ఉద్యోగులకు సి ఎన్ సి ఓ ఏ క్లబ్ నందు శుక్రవారం కౌన్సిలింగ్ ను నిర్వహించారు. ఏ.పి.ఏ ఏరియాలో గైర్హాజరు అవుతున్న 180 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్ కు ఆహ్వానించారు.120 మంది వారి కుటుంబ సభ్యులతో హాజరైనారు.వారికి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.ఎందుకు గైర్హాజరు అవుతున్నారని ఆరా తీశారు.అనారోగ్య సమస్యలు ఉన్నవారు సంబంధిత డాక్టర్ వద్దకు వెళ్ళాలని,ఉద్యోగులు గైర్హాజరు హాజరు కారణంగా మీ కుటుంబ సమస్యలతోపాటు సంస్థ ఉత్పత్తి లక్ష్యాలు సాదించడాని ఇబ్బందులు ఏర్పడుతున్నాయని,మీ కుటుంబ సభ్యుల భవిషత్తు కోసం గైర్హాజరు కాకుండా విధులకు హాజరు కావాలని జి.ఎం కె.వెంకటేశ్వర్లు తెలిపారు.అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగన్నతులు పొందుతున్న వారిని ఆదర్శంగా తీసుకొని విధులకు సక్రమంగా హాజరుకావాలని,సింగరేణి సంస్థ ఉద్యోగులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. రాబోయే మూడు నెలల పాటు పర్యవేక్షిస్తామని, ప్రవర్తన మారకపోతే తగిన చర్యలను తీసుకోవాల్సి వస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కే.నాగేశ్వర రావు, ఎస్ వో టూ జీ ఎం బి.సత్యనారాయణ, ఎ ఐ టి యు సి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జూపాక రాంచందర్, ఐ ఎన్ టి యు సి ప్రతినిధి ఎస్.సమయ్య, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మ, డి వై పి ఎం హరీష్, సీనియర్ పి. ఓ లు మతీన్ హుస్సేన్, ఎల్.రవిచంద్ర, పిట్ సెక్రటరీలు కొమరయ్య, గంగాధర్ లతోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.